గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 18-10-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-10-18 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-10-19 | 2022-10-20 | 2022-10-21 | 2022-10-22 | 2022-10-23 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 15.0 | 22.0 | 12.0 | 15.0 | 12.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.0 | 31.5 | 32.2 | 32.0 | 32.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 22.5 | 22.3 | 22.4 | 22.3 | 22.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 83 | 85 | 84 | 86 | 82 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 74 | 78 | 76 | 76 | 75 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 7.0 | 7.0 | 6.0 | 5.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 90 | 70 | 30 | 60 | 20 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 31-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

రాగల అయిదు రోజులలో ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నందున ఖరీఫ్ పంటలు కోతలు కోస్తున్న రైతులు కళ్ళాల్లో వున్న ధాన్యాన్ని ప్లాస్టిక్ శీట్లతో కప్పి భద్రపరచుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

కందిలో మరూకా మచ్చల పురుగు నివారణగా వేప గింజల కషాయం 5 మీ.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ కోత చేపడుతున్న రైతులు పొడి వాతావరణం ఉన్న రోజుల్లో కోత చేపట్టి కాయలను బాగా ఆరబెట్టి గింజలో తేమ శాతం 8-9 ఉండేలా చూసి ప్లాస్టిక్ గోతాలలో నిల్వ చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం నారుమడులు పోసుకుంటున్న రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని ఎకరాకు 25-30 కేజీల విత్తనం చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. • వరి నాట్లు చేపడుతున్న రైతులు తప్పనిసరిగా సుడి దోమ ఆశించకుండా ప్రతి 2 మీటర్ల ఊడ్పుకి 20 సెం.మీ. కాలి బాటలు వేసుకోవాలి. దాని వలన మొక్కలకు గాలి, వెలుతురు బాగా ప్రసరించి సుడి దోమ ఆశించే అవకాశాలు తగ్గుతాయి. |
| కంది | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు కందిలో మరూకా మచ్చల పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది నివారణగా వేప గింజల కషాయం 5 మీ.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| మైజ్ | మొక్క జొన్నలో కత్తెర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా వుంటే ఎమమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.బి. 0.4 మి.లీ./లీ. నీటికి (లేక) క్లోరాంత్రినిలిపోల్ 0.4 మి.లీ./లీ. నీటికి చొ.న. సుడులు (లేదా) మొవ్వు లోపలి ఆకులు తడిచేల పిచికారి చేయాలి. ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు 10 కిలోల తవుడు + 2 కిలోల బెల్లం మరియు 2 కిలోల నీరు కలిపి 24 గంటల పాటు పులియ బెట్టి ఆ మిశ్రమానికి 100 గ్రా. థయోడికార్బ్ మందును కలిపి సాయంత్రం పూట సుడులు లేదా మువ్వులలో వేయాలి. |
| చెరుకుగడ | • జిల్లాలో వర్ష సూచన ఉన్నందున చెరకు పంటలో మొక్కల వరుసల మొదళ్లకు మట్టిని ఎగదోసి పంట పెరుగుదలను బట్టి జడ చుట్టు చేపట్టినట్లైతే చెరకు తోటలు వాలిపోకుండా నిలదొక్కుకొనేందుకు అవకాశం వుంటుంది. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మరియు కురుస్తున్న వర్షానికి దూదేకుల పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మీ.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |

## పశువులు ప్రత్యేక సలహా:

| పశువులు | పశువులు ప్రత్యేక సలహా |
|---|---|
| గొర్రెలు | గొర్రెలు (నీలి నాలుక వ్యాధి) ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు గొర్రెలలో నీలి నాలుక జబ్బు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు నీలి నాలుకను వ్యాపింప జేయు క్యులికాయిడ్ దోమలను నివారించుటకు షెడ్లలో వేప ఆకులతో పొగ వేయుట, మరియు వర్షపు నీటి నిల్వ లేకుండా షెడ్ల చుట్టూ పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలి. టీకాలు వేయించని వాళ్ళు వేయించాలి. |